నిరుద్యోగ భృతి ఎప్పుడో..!



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి ఉద్యోగం కల్పిస్తామని లేకుంటే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఇప్పటికే వంద రోజులు కావస్తోంది. డిగ్రీ చదివి ఖాళీగా ఉంటు న్నాను. ఇప్పటి వరకూ ఉద్యోగం లేదు. భృతి కూడా ఇవ్వడం లేదు. 2014 ఎన్నికల ప్రచారంలో కూడా టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పింది కానీ ఇవ్వలేదు. ప్రస్తుతం కూడా భృతి ఎగ్గొట్టే ఆలోచనలో ఉన్నట్టుంది.

- జి. శిరీషా, నిరుద్యోగి, కాకినాడ

అందుకే ఓటు వేశాం



మహిళలకు ప్రతి నెలా రూ.1,500 చొప్పన ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకే ఓటు వేశాం. కానీ ఇప్పుడు దాని గురించి మాట్లాడడం లేదు. ప్రతి మహిళ ఈ నగదు కోసం ఎదురు చూస్తోంది. ఈ ప్రభుత్వం మహి ళలను మోసం చేస్తోందనిపిస్తోంది. తక్షణం మహిళల ఖాతాలో సొమ్ము జమ చేసి హామీని నిలుపుకోవాలి.

- నల్ల రాణి, గృహిణి, వాకలపూడి గ్రామం, కాకినాడ రూరల్

ఇంకా ప్రకటనే లేదు



సూపర్ సిక్స్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నాయకులు ఎన్నికల్లో ప్రచారం చేశారు. అందులో ప్రతి ఇంటికీ ఏడా దికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు కావస్తున్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల గురించి మాట్లాడడం లేదు. కనీసం ఎప్పుడు ఇస్తారో కూడా ప్రకటించడం లేదు. లబ్ధిదారులం దరం ఎదురు చూస్తున్నాం. ముందు ఒక మాట, తర్వాత ఒకమాట కాకుండా, ఇచ్చిన హామీ అమలు చేస్తే బాగుంటుంది.

- ఉలుసు వీరవేణి, గృహిణి, వేములవాడ

అప్పు చేశాం



సార్వా సీజన్ అంతటా పెట్టుబడి సాయం అం దక ఇబ్బందులు పడ్డాం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, మే నెలలోనే రైతు భరోసా పేరిట పెట్టుబడి సాయం అందేది. కూటమి నాయకులు అధికారంలోకి వస్తే అన్న దాత సుఖీభవ పేరిట ఏటా రూ 20 వేలు అందిస్తామ న్నారు. ఇప్పటి వరకూ ఇవ్వనే లేదు. వ్యవసాయం పనుల్లో అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కూడా స్పందించి, రైతులకు న్యాయం చేయాలి.

- వెలుగుబంట్ల సురేష్, రైతు, కూరాడ

ఎదురుచూస్తున్నాం



అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పి స్తామని కూటమి నేతలు ఎన్నికల్లో ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నా ఇంకా ఉచిత బస్సు ప్రయాణంపై ఎటువంటి ప్రకటన లేదు. ఇచ్చిన హామీ ఎప్పుడు అమలు చేస్తారని ఎదురు చూస్తున్నాం.

- వై.ధనలక్ష్మి, మహిళ, కాకినాడ

బాబు ష్యూరిటీ.. నో క్లారిటీ..

- సూపర్ సిక్స్ ఊసే ఎత్తని కూటమి
- పథకాలు అమలుకాక లబ్ధిదారుల గగ్గోలు
- వైఎస్సార్ సీపీ హయాంలో లబ్ధి పొందిన ప్రజలు

మహిళలకు ప్రతి నెలా రూ.1500




కాకినాడ సిటీలో 79,280 మంది ఈ పథకానికి అర్హులుగా ఉన్నారు. వీరికి నెలకు రూ.1,500 చొప్పున రూ.11,89,20,000 ఇవ్వాల్సి ఉంది. కాకినాడ రూరల్‌లో 1,30,000 మంది ఈ పథ కానికి అర్హులుగా ఉన్నారు. వీరికి నెలకు రూ.1,500 చొప్పున రూ.19,50,00,000 ఇవ్వాల్సి ఉంది.

బోట్‌క్లబ్: మేము అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలతో అన్ని విధాలా మేలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు ఏ క్లారిటీ ఇవ్వడం లేదు. అధికారం చేపట్టి వంద రోజులు కావస్తున్నా, కనీసం ఒక్క పథకం ఇప్పటికీ అమలు చేయలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా, ఏటా సం క్షేమ పథకాలు ఏ నెలల్లో ఇస్తామో తెలియజేస్తూ సం క్షేమ క్యాలెండర్ అమలు చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు కావస్తున్నా.. ఇంకా సంక్షేమ పథకాల ఊసే లేదు. చదువుకునే పిల్లలు ఇంటిలో ఎంత మంది ఉం టే అంతమందికీ రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పారు. స్కూళ్లు మొదలై నెలలు గడుస్తున్నా ఈ పథ కంపై ఇంత వరకూ క్లారిటీ లేదు. ఇప్పుడు అంత మం దికి ఇవ్వలేమని చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా నిధులు రైతులకు ఒక్క రూపాయి కూడా అం దలేదు. ఇంకా వాటి విధి విధానాల రూపకల్పన చేయనే లేదు. పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు బయట వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళ లందరికీ ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అది ఇప్పటికీ అమలు కాలేదు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి అమ్మాయికి నెలకు రూ.1,500 చొప్పున ఇస్తామని గొప్పలు చెప్పిన ఆ పథకం కూడా కార్యరూపం దాల్చలేదు. అర్హులైన నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేల చొప్పున నిరు ద్యోగ భృతి ఇస్తామని చెప్పి, దాని సంగతీ మర్చి పోయారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచి తంగా ఇస్తామని ఎన్నికల్లో కూటమి నేతలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ మూడు సిలిండర్లు ఇచ్చే పరిస్థితి లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పడంతో, ఆ హామీ కూడా అట కెక్కినట్లేనని ప్రజలు మనోవేదనకు గురవుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అనేక పథకాలు సకాలంలో అమలు చేశారు. తన ఐదేళ్ల పాలనలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజలకు అందాల్సిన సాయాన్ని పూర్తిస్థాయిలో అందించారు. అమ్మఒడి వేసి విద్యార్థుల తల్లిదండ్రులకు సాయం అందిం దచారు. జూన్ వచ్చేసరికి రైతు భరోసా వేసి రైతులను ఆదుకున్నారు. విద్యా దీవెన, వసతి, జగనన్న కానుక, ఆసరా, చేయూత, నేతన్న నేస్తం, జగనన్న తోడు ఇలా ఎన్నో పథకాలు అందించి ప్రజలకు అండగా నిలిచారు. ఆయన పాలన ఓ స్వర్ణ యుగమనే ప్రజలు చెప్పుకొంటున్నారు.



ఇంకా డబ్బు పడలేదు



మా అమ్మాయి ప్రభుత్వ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఇంకా తల్లివందనం డబ్బు పడ లేదు. గత ఐదు సంవత్స రాలు నాకు అమ్మఒడి పథకంలో నగదు క్రమం తప్పకుండా అందేది. ఆ డబ్బు లతో ఇప్పటి వరకూ చదువు సక్రమంగా సాగింది. ఈ ఏడాది ఇంకా సొమ్ములు పడలేదు. ఆ డబ్బులు పడతాయని ఎదురు చూస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు కొని త్వరగా డబ్బులు వేస్తే మంచిది.

- దదాల పద్మావతి, పేర్రాజుపేట కాకినాడ

గత ప్రభుత్వం జూన్ కల్లా వేసేది



తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఉండే అం దరికీ రూ.15 వేలు చొప్పున ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఇప్పటికే స్కూళ్లు తెరచి నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ మాకు డబ్బు పడలేదు. నా ఇద్దరు పిల్లలను ప్రైవేట్ స్కూల్‌లో చదవిస్తు న్నాను. గత ప్రభుత్వం జూన్‌లో అమ్మఒడి వేసేది. నాకు కష్టం అనిపించేది కాదు. ఇప్పుడు ఇద్దరికీ ఫీజులు కట్టాలంటే ఇబ్బంది పడుతున్నాను.

- శ్రవంతి, గృహిణి, కాకినాడ



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రజలకు అందించిన పథకాలు

అమ్మఒడి పథకం..

నియోజకవర్గం	సంవత్సరం	లబ్ధిదారులు	మొత్తం
కాకినాడ సిటీ	2019-20	37,420	రూ.56,13,00,000
	2020-21	39,654	రూ.55,51,56,000
	2021-22	37,630	రూ.52,68,20,000
	2022-23	36,854	రూ.47,91,02,000

నియోజకవర్గం	పథకం	లబ్ధిదారులు	మొత్తం
కాకినాడ రూరల్	రైతు భరోసా	22,716	రూ.106.96కోట్లు
	అమ్మ ఒడి	30,220	రూ.134.29కోట్లు


యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి



కాకినాడ సిటీలో 47,980 ఇళ్లు ఉన్నాయి. వీటిలో ప్రతి ఇంటిలోను నిరుద్యోగులు ఉన్నారు. వీరికి ఉద్యోగ అవకాశం కల్పించ కుంటే, ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృ తి కింద ఇవ్వాలి. ఇలా నియోజకవర్గంలో నిరుద్యోగులకు రూ.14,39,40,000 ఇవ్వాల్సి ఉంది.

కాకినాడ రూరల్‌లో 68 వేల మంది నిరుద్యో గులు ఉన్నారు. వీరికి ఉద్యోగ అవకాశం కల్పించకుంటే ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి కింద ఇవ్వాలి. ఇలా నియోజకవర్గంలో నిరుద్యోగులకు రూ.20,40,00,000 ఇవ్వాల్సి ఉంది.

కూటమి పాలనలో ఒక్కో ఏడాదికి రైతులకు అందాల్సిన సాయం



కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 12,500 మంది రైతులు ఉన్నారు. వీరికి రూ.20,000 చొప్పున ఈ పథకం కింద రూ.25,00,00,000 ఇవ్వాల్సి ఉంది.

ఒక్కో ఏడాదికి తల్లికి అందాల్సిన సాయం



కాకినాడ సిటీ నియోజకవర్గంలో 36,854 మం ది ఈ పథకానికి అర్హులుగా ఉన్నారు. వీరికి నెలకు రూ.15,000 చొప్పున రూ.55,28,10,000 ఇవ్వాల్సి ఉంది. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో34,230 మంది ఉండగా వీరికి రూ.51,34,50,000 ఇవ్వాల్సి ఉంది.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



కాకినాడ సిటీ నియోజకవర్గంలో 1,32,327 మంది మహిళలు ఉన్నారు. వీరందరూ పథకానికి అర్హులే. అందరికీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 1,32,327 మంది మహిళలు ఉన్నారు.

మూడు సిలిండర్లు ఉచితం



ప్రతి ఇంటికీ సంవత్సరానికి మూడు సిలిం డర్లు ఇస్తామన్నారు. సిటీ నియోజకవర్గంలో 47,980 కుటుంబాలు అర్హులుగా ఉన్నారు. అందరికీ ఈ పథకం వర్తింపజేయాలి. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 68, 227 కుటుంబాలు అర్హులుగా ఉన్నారు. అం దరికీ ఈ పథకం వర్తింపజేయాల్సి ఉంది.

క్లుప్తంగా

మరో ఆరు నెలల ప్రత్యేకాధికారి పాలన

కాకినాడ: నగరపాలక సంస్థ ప్రత్యేక అధికా రిగా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి మరో ఆరు నెలల పాటు కొనసాగనున్నారు. ఈ మేరకు జీవో ఎంఎస్ నం.90 పుర పరిపాలన మం త్రిత్వ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అని ల్‌కుమార్ సింఘాల్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల క్రితం కాకినాడ నగరపాలకసంస్థ పాలకవర్గ పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి ప్రత్యేకా ధికారి పాలన కొనసాగుతోంది. ప్రస్తుత పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో ఈ నెల 16 నుం చి మరో ఆరు నెలల పాటు కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేశారు.

నిత్య వ్యాయామంతో ఆరోగ్యకర జీవితం

బోట్‌క్లబ్: ఆరోగ్యకర జీవనానికి నిత్యం వ్యాయామం చేయాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అద్దాల సత్యనారా యణ అన్నారు. ప్రపంచ ఫిట్‌నెస్ దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్సార్ షటిల్ స్టేడియంలో బుధవారం సంఘం ఆధ్వర్యంలో ఔత్సాహిక క్రీడాకారులకు క్రీడా సామగ్రి పం పిణీ చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ, కఠిన వ్యాయామం చేయడం ద్వారా శరీరం దృ ఢంగా ఉంటుందన్నారు. నిత్య వ్యాయామంతో అధిక బరువును నియంత్రించుకోవచ్చని, గుం డె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరవని వివరించారు. కండ రాలు, ఎముకల దృఢత్వానికి దోహదప డుతుందన్నారు. ఆందోళన, నిరాశను తగ్గించి. జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంద న్నారు. క్రీడాకారులకు జామి చైతన్య, కిరణ్ క్రీడా సామగ్రిని అందజేశారు.

ఆరోగ్యానికి కొవ్వు కూడా అవసరమే..

కాకినాడ రూరల్: ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించడానికి కొద్దిపాటి కొవ్వు కూడా అవస రమని పోషకాహార నిపుణులు మల్లీశ్వరి అన్నారు. అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రమణయ్యపేటలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. శరీరానికి శక్తిని అందించడానికి, నరాల వ్యవస్థ సజావుగా సాగడానికి, ఎప్పటికప్పుడు కండరాల సంకోచ, వ్యాకోచాలకు, శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధీకరణకు కొవ్వు అవసరమన్నారు. నిత్యం ఆహారం ద్వారా కొవ్వు శరీరంలోకి చేరుతుందన్నారు. అవసరా నికి మించి కొవ్వు చేరడం శ్రేయస్కరం కాద న్నారు. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంద న్నారు. ట్రస్ట్ ప్రతినిధులు అడబాల రత్నప్ర సాద్, రాఘవరావు, శ్రీవాణి పాల్గొన్నారు.

అధికారులు మభ్యపెడుతున్నారు

- కాంట్రాక్టు నర్సుల ఆవేదన



జీజీహెచ్ వద్ద నిరసన చేపట్టిన కాంట్రాక్టు నర్సులు

కాకినాడ క్రైం: ప్రభుత్వం తరపున అధికారులు కాం ట్రాక్టు నర్సులను అన్ని దశల్లోనూ మభ్యపెడుతు న్నారని కాకినాడ జీజీహెచ్ కాంట్రాక్టు నర్సులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను నెరవే ర్చాలని కోరుతూ చేపట్టిన నర్సుల నిరసన బుధ వారం 12వ రోజుకి చేరింది. ఏపీ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ, కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్ వెల్ఫేర్ అసోసియే షన్ల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో నాయకులు మాట్లాడుతూ,, తమ భవిష్యత్తును చిది మేస్తున్న జీవో నం.115 అమలుకు గుడ్డిగా ముం దుకు వెళ్లడం సబబు కాదన్నారు. మూడున్నరేళ్ల జీఎన్ఎం చదివిన ఏఎన్ఎంలకు ఇస్తున్న 18 నెలల ఇంటెన్సిఫైడ్ ట్రైనింగ్ సరికాదని స్పష్టం చేశారు. కేవలం విపత్తులు, విపత్కర వేళల్లో వీరి సేవలను వినియోగించుకుంటామంటూ కాంట్రాక్టు నర్సులను మభ్యపెడుతున్న అధికారులు, వారికి మంజూరు చేసే ధ్రువపత్రాలలో ఆ విషయాన్ని ముద్రించి నిర్ధారించాలన్నారు. రెగ్యులర్ స్టాఫ్ నర్సును నియమించేందుకు చేసే అన్ని అధికారిక ప్రక్రియలు చేపడుతూ ఏఎన్ఎంలను నర్సులుగా నియమించడం లేదని ఎలా అంటారని ప్రశ్నిం చారు. తమను రెగ్యులర్ చేసి శ్రమ దోపిడీ నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. సేవల క్రమ బద్ధీకరణ, జీవో నం.115 రద్దును కోరుతూ రాష్ట్రం లో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులంతా ఏకమయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జేఏసీ ఏర్పాటు చేయను న్నట్టు తెలిపారు. న్యాయపరమైన డిమాండ్ల సాధ నకు ఎంతైనా పోరాడతామని స్పష్టం చేశారు.

జిల్లా స్కూల్ గేమ్స్ ఎంపికలు ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో రమేష్

నాగమల్లితోట జంక్షన్: జిల్లా క్రీడా మైదానంలో బుధవారం ఫుట్‌బాల్ అండర్-17, జూడో, రెజ్లింగ్, టీటీ, సపక్‌తక్రా అండర్-14, 17 జిల్లా జట్ల ఎంపికలను కాకినాడ జిల్లా విద్యా శాఖాధికారి రమేష్ ప్రారంభించారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి తూర్పు గోదావరి జట్లు విజయం సాధించాలని ఆకాంక్షిం చారు. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 800 మం ది క్రీడాకారులు పాల్గొన్నట్టు కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి లంక జార్జ్ తెలిపారు. డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్, డీఎస్ఏ కాకినా డలో సెలెక్షన్స్, రాష్ట్ర స్థాయి పోటీలకు అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు .ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ స్పోర్ట్స్ సెక్రటరీ శ్యామ్‌కుమార్, రాష్ట్ర సెక్రటరీ కుమార్, రోలర్ స్కేటింగ్ జిల్లా ట్రెజరర్ రమేష్, కాకినాడ జిల్లా పీఈటీల సంఘ అధ్యక్షుడు రవిరాజ్, సెక్రటరీ నూకరాజ్, ట్రెజ రర్ కొర్, సునీల్‌కుమార్, బంగార్రాజు, శ్రీని వాస్, పట్టాభి, పరశురాం, తంబీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ఘన సత్కారం



అవేక్ క్రానియోటమీ శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందం

కాకినాడ క్రైం: అత్యంత అరుదైన రీతిలో కాకినాడ జీజీహెచ్‌లో రోగికి నటుడు బ్రహ్మానందం వీడి యోలు చూపిస్తూ అవేక్ క్రానియోటమీ అనే బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్స నిర్వహించిన వైద్య బృందానికి తగిన గౌరవం దక్కింది. బుధవారం జీజీహెచ్‌లో రంగరాయ వైద్య కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్ ఈ వైద్య బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి హాజరయ్యారు. శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల ఘనతను కొనియాడారు. కాకినాడ జీజీహెచ్ సేవలపై ప్రజల్లో మరింత విశ్వ సనీయత పెరిగేలా చేశారన్నారు. శస్త్రచికిత్సలో కీలకంగా వ్యవహరించి సత్కారం పొందిన వారిలో డాక్టర్ విష్ణువర్ధన్‌తో పాటు, న్యూరో సర్జరీ హెచ్‌వోడీ డాక్టర్ విజయశేఖర్, ప్రొఫెసర్ డాక్టర్ గిరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి, అనస్థీ ఎయా ప్రొఫెసర్ డాక్టర్ వింధ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమా మేరీ మంజుల, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ జరీనా, డాక్టర్ కరుణశ్రీ, ఎస్ఆర్‌లు, పీజీ వైద్యులు సుధీర్, అమృ త, నిఖిల్, సుమిత్ ఉన్నారు.

జేఎన్‌టీయూకేలో బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం



బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభిస్తున్న వీసీ మురళీకృష్ణ

నాగమల్లితోట జంక్షన్: జేఎన్‌టీయూకే ప్రాంగణం లోని ఇండోర్ స్టేడియంలో పునర్నిర్మించిన బ్యాడ్మిం టన్ కోర్టును ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, విద్యతో పాటు, క్రీడలకు జేఎన్‌టీ యూకే ప్రాధాన్యమిస్తుందన్నారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని చెప్పారు. జీవితంలో క్రీడలను భాగంగా మలచుకో వాలన్నారు. సింథటిక్ లేయర్‌తో ఆధునీకరించిన బ్యాడ్మింటన్ కోర్టు క్రీడాకారులకు మరింత సౌకర్య వంతంగా ఉంటుందన్నారు. ఇండోర్ స్టేడియంలో కల్పిస్తున్న సదుపాయాలను ఆయన పరిశీలించి, బ్యాడ్మింటన్, టీటీ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరి చారు. కార్యక్రమానికి అతిథిగా ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్, యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, స్కూల్ ఆఫ్ మేనే జ్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ ఎ.కృష్ణమోహన్, ఏఈఈ సన్నీ ఫ్రాన్సిస్, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కాకినాడలో 5కే రన్



5కే రన్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ భావన

కాకినాడ: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగం గా బుధవారం కాకినాడలో 5కే రన్ నిర్వహిం చారు. స్థానిక రాజా ట్యాంక్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ పరుగును కార్పొరేషన్ కమిష నర్ భావన బుధవారం సాయంత్రం జెండా ఊపి ప్రారంభించారు. 15 రోజుల పాటు ప్రజల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ చెప్పారు. శ్యామ్ ఇన్‌స్టిట్యూట్, హాకీ క్రీడాకా రులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్పొరేషన్ కార్యదర్శి ఏసుబాబు, ఎస్ఈ సత్యకుమార్ తదిత రులు హాజరయ్యారు.

వర్షాలు, వరద నష్టాలపై త్వరలో నివేదిక

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెల్లడి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ సిటీ: ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో 16 మండలాల్లోని 40 గ్రామాలు, నాలుగు మున్సి పాలిటీలు గడచిన మూడు నెలల్లో సంభవించిన వర్షాలు, వరదలకు ప్రభావితం అయ్యాయని కలెక్టర్ షణ్మోహన్ సగిలి వెల్లడించారు. వీటిపై పూర్తి వివరా లను త్వరలోనే నివేదిక సమర్పిస్తామని చెప్పారు. భారీ వర్షాలు, వరదల నష్ట గణనపై ఏపీ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఏపీఎస్డీఎంఏ), రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి ఆర్పీ సిసోడియా అమరావతి నుం చి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తో పాటు, జేసీ రాహుల్ మీనా, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. గత జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భారీ వర్షాలు, వరద ప్రభావిత మండలాలు, ముంపు నకు గురైన గ్రామాలు, దెబ్బతిన్న గృహాల సంఖ్య, మరణాలు, పరిహారాల/చెల్లింపు, ఇతర నష్టాల గణన వివరాలపై స్పెషల్ సీఎస్ సిసోడియా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు, దెబ్బ తిన్న గృహాలు, ఇతర వాటికి పరిహారం చెల్లిస్తామ న్నారు. వరద నష్టం గణన ప్రక్రియను జిల్లా యం త్రాంగం పారదర్శకంగా చేపట్టిందన్నారు. డీఆర్‌ఓ డి.తిప్పేనాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు శ్రమించిన నేత ఏచూరి

సంస్మరణ సభలో వక్తల నివాళులు



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కాకినాడ సిటీ: దేశంలో మతోన్మాద శక్తులను ఎదు ర్కొని, దేశ సమైక్యత, సమగ్రత కోసం అహర్నిశలు శ్రమించిన ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి అని పలువురు వక్తలు శ్రద్ధాంజలి ఘటించారు. కారి ్మక వర్గ శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన యోధుడని కొనియాడారు. బుధవారం కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్‌లో సీఐటీయూ కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మ రణ సభ జరిగింది. సీఐటీయూ నగర కన్వీనర్ మలక వెంకటరమణ అధ్యక్షత వహించారు. సంఘ అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జీ తదితరులు ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ప్రఖ్యాత జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థిగా ఎస్ఎఫ్ ఐలో చేరి, అభ్యుదయ మార్గంలో పయనించా రన్నారు. సీపీఎంలో వివిధ కీలక స్థాయుల్లో నాయ కుడిగా ఎదిగిన ఏచూరి 2015 నుంచి అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఉన్నారన్నారు. 2005 నుంచి 2017 వరకు 12 ఏళ్ల పాటు రాజ్యసభలో ప్రజావాణి వినిపించారన్నారు. దేశంలో జరిగిన కార్మిక, రైతాంగ పోరాటాలకు అండగా నిలిచార న్నారు. అంతర్జాతీయంగా కమ్యూనిస్టు, సోషలిస్టు వర్కర్స్ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన గొప్ప మార్క్సిస్టు మేధావి ఏచూరి అని కొనియాడారు. ఏచూరి పిలుపుతో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగిస్తూ, మత సామరస్యం పాటించాలని, లౌకిక వాదాన్ని కాపాడుకోవాలన్నారు. ఇంకా సీఐ టీయూ నాయకుడు చెక్కల రాజ్‌కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకుడు వి సత్యనారాయణ, పెన్షనర్ల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.స త్తిరాజు, మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.వెంకటరావు తదితరులు ప్రసంగిం చారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు ఎ.రమణమ్మ, జ్యోతి, నీరజ, విజయ, భారతి, పద్మ, సత్యవేణి, రాజేశ్వరి, వర్మ, చరణ్, విజయ్ కుమార్, రమేష్, తలుపులమ్మ, అనపర్తి ఏడుకొం డలు తదితరులు పాల్గొన్నారు.

మాన్యువల్ స్కావెంజింగ్ ఫ్రీ జిల్లాగా కాకినాడ

- కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ సిటీ: జిల్లాను మాన్యువల్ స్కావెంజింగ్ ఫ్రీగా ప్రకటిస్తున్నట్టు కలెక్టర్ షణ్మోహన్ సగిలి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ఏమైనా అభ్యంతరాలుంటే అక్టోబర్ 4వ తేదీలోపు సంబం ధిత మున్సిపాలిటీ, మండల ప్రజాపరిషత్ అధికా రుల ద్వారా వివరాలను జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ, సాధికారత కార్యాలయానికి తెలియజే యాలన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం కాకినాడ జిల్లాలో మాన్యువల్ స్కావెం జర్స్, ఇన్-శానిటరీ లెట్రిన్స్ వివరాలపై సర్వే నిర్వ హించిందన్నారు. జిల్లాలో మాన్యువల్ స్కావెం జర్స్, ఇన్-శానిటరీ లెట్రిన్స్ లేవని జిల్లా పం చాయతీ కార్యాలయం, జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల నుంచి నివేదికలు అంది నట్టు తెలిపారు. దీంతో జిల్లాలో మాన్యువల్ స్కావెంజింగ్ ఫ్రీ జిల్లాగా ప్రకటిస్తున్నట్టు కలెక్టర్ వివరించారు.